## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 52 ఆదివారం, మే 26, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8







## జలవనరుల పరిరక్షణకు వాటర్ కమిషన్: ఉత్తమ్

హైదరాబాద్, మే 25 : రాష్ట్రంలో చెరువులు, కుంటలు, జలవనరులను పరిరక్షించేందుకు వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్, పీపుల్స్ మానిటరింగ్ గ్రూప్ ఆన్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్, సిటీజన్ కన్స్యూమర్ అండ్ సివిక్ యాక్షన్ గ్రూప్‌లు సంయుక్తంగా 'ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ ఇన్ ఇండియా ఫోకస్ ఆన్ తెలంగాణ' అంశంపై బేగంపేట హొటల్ హరిత ప్లాజాలో నిర్వహించిన మీడియా వర్క్‌షాప్‌లో ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నిపుణులు, మేధావులు రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ కోసం ఓ ప్రణాళికను రూపొందించి అందజేస్తే అమలుచేస్తామని తెలిపారు. ధరిత్రిని రక్షిం చుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమావేశంలో పర్యావరణవేత్త, ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, డీ నర్సింహారెడ్డి, రీచా మిశ్రా, ఎం వేణుగోపాల్‌రావు, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినొద్దు

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు



- ఒకే గొడుగు కిందకు విపత్తు నిర్వహణ
- యాక్షన్ ప్లాన్ 4 లోగా సిద్ధం చేయండి
- కోడ్ ముగియగానే సన్నద్ధతపై తనిఖీలు
- వర్షాల విపత్తుపై సమీక్షలో సీఎం రేవంత్
- మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపండి
- సరఫరా చేయాలంటేనే భయపడాలి..
- యాంటీ డ్రగ్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయండి
- కేసుల్లో ఎంతటివారున్నా వదలొద్దని ఆదేశం

హైదరాబాద్, మే 25 : వచ్చే వర్షాకాలంలో రాజధాని నగరం హైదరాబాద్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వర్షాల సందర్భంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా, ఎక్కడా సరఫరాలో అంతరాయాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎవరైనా నిర్లక్ష్యం వహించి, హైదరాబాద్ ప్రతిష్ఠను దెబ్బ తీసేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారిపై వేటు తప్పదని స్పష్టం చేశారు. చొరవతో పనిచేసే వారిని ప్రోత్సహించి, ఉన్నత స్థానాలు కల్పిస్తామని చెప్పారు. శనివారం ఆయన హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జీహెచ్ ఎంసీ పరిధిలో వానాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. హైదరాబాద్ మహానగరానికి సంబంధించి వివిధ విభాగాలను ఒకే గొడుగు కిందకి తెస్తూ విపత్తు నిర్వహ ణ వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని చెప్పారు. వర్షాకాలంలో మాత్రమే కాకుండా 365 రోజులూ పని చేసేలా ఉండాలన్నారు. ఒక్కో విభాగం నుంచి ఒక్కో అధికారి విపత్తు నిర్వహణకు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. జూన్ 4 లోగా సంబంధిత ప్రణాళిక సిద్ధం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. నగరంలోని నాలాల్లో పూడిక తీసే విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని, తీసిన పూడికను గుర్తించిన క్వారీ ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ఓపెన్ సెల్లార్ గుంతల వద్ద ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, వాటికి బారికేడింగ్ ఉండేలా ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టం చేశారు. గతంలో జరిగిన సంఘటనలను పాఠాలుగా తీసుకొని, అలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో నాలాల సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించాలని చెప్పారు. సమస్యాత్మక నాలాల దగ్గర రోజూ క్లీనింగ్ చేపట్టాలని ఆదేశించారు. తాను కూడా కోడ్ ముగియగానే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, వర్షాల విపత్తును ఎదుర్కొనే విషయంలో వివిధ విభాగాల సన్నద్ధతను పరిశీలిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు ఉన్నతాధికారుల్ని ఆదేశించారు.



## మాకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చారా? నిరూపిస్తే రాజీనామా

### బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, మే 25 : తెలంగాణకు మించి దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనైనా ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చినట్టు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. దేశంలోనే అత్యధికంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అటెండర్ నుంచి గ్రూప్ – 1 అధికారి వరకు స్థానికులకు 95 శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం మరేదైనా ఉంటే చూపాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు సవాల్ చేశారు. తమ హయాంలో ప్రతి ఏడాది 19 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసినట్టు చెప్పారు. కాంగ్రెస్ మాత్రం 2004 నుంచి 2014 వరకు ఏడాదికి 1000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని విమర్శించారు. 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి వాటికి ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చారో, ఎప్పుడు పరీక్ష పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశా రు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, గాదరి కిశోర్, మాజీ ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, ఎం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విద్యార్థులకు ఉద్యోగాల్లో జరిగిన అన్యాయం పై కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేశారని గుర్తుచేశారు. ప్రధాని వద్ద ఒత్తిడి తెచ్చి తెలంగాణలో స్థానికులకు 95 శాతం రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. కేసీఆర్ తొలి ముఖ్యమంత్రి కావడం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభు త్వం 24,086 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే, తెలంగాణకు వచ్చింది 10 వేలు మాత్రమేనని తెలిపారు.



## గుజరాత్‌లోని ఓ గేమింగ్ జోన్‌లో ఘోర అగ్నిప్రమాదం... 20 మంది మృతి

### రాజ్‌కోట్‌లోని టీఆర్పీ గేమింగ్ జోన్ లో మంటలు
### మృతుల్లో పలువురు చిన్నారులు

గుజరాత్ లోని రాజ్ కోట్ నగరంలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఇక్కడి టీఆర్పీ గేమింగ్ జోన్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 20 మంది మృత్యువాత పడ్డారు. పలువురు గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్టు భావిస్తున్నారు. 20 మంది చిన్నారులను అధికారులు కాపాడారు. ఈ ప్రమాదంపై రాజ్ కోట్ పోలీస్ కమిషనర్ రాజు భార్గవ స్పందించారు. ఇప్పటివరకు ఘటన స్థలం నుంచి 20 మృతదేహాలను వెలికితీసినట్టు తెలిపారు. టీఆర్పీ గేమింగ్ జోన్ లో ఈ మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించిందని, ప్రస్తుతానికి అక్కడ మంటలు అదుపులోకి వచ్చాయని, సహాయక చర్యలు కొనసాగుతున్నా యని వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సీపీ పేర్కొన్నారు. గేమింగ్ జోన్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాజ్ కోట్ లో అగ్నిప్రమాదం తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వెల్లడించారు. కాగా, ఈ ఘటనలో మృతి చెందిన వారికి రూ.4 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తున్నట్టు గుజరాత్ సీఎం భూపేంద్ర భాయ్ పటేల్ ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50 వేలు ఇస్తామని తెలిపారు.

## టీడీపీ కార్యకర్త శేషాద్రిపై దాడిని ఖండించిన చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గంలో 89-పెద్దూరులో ఘటన
- టీడీపీ కార్యకర్త శేషాద్రిపై వైసీపీ శ్రేణుల దాడి
- ఓటమి ఖాయమని తెలియడంతో విచక్షణ కోల్పోతున్నారన్న చంద్రబాబు
- వైసీపీ మూకల ఆటకట్టిస్తామని హెచ్చరిక



చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం 89–పెద్దూరులో టీడీపీ కార్యకర్త శేషాద్రిపై దాడి జరిగింది. ఈ ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. తమ కార్యకర్త శేషాద్రిపై వైసీపీ శ్రేణుల దాడిని ఖండిస్తున్నట్టు తెలిపారు. ఓటమి ఖాయమని తెలియడంతో విచక్షణ కోల్పోతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. అందుకే టీడీపీ కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు, రౌడీలు దాడులకు పాల్పడుతున్న సంఘటనలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు చేపట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. అల్లర్లు సృష్టించాలని చూస్తున్న వైసీపీ మూకల ఆటకట్టిస్తాం అని హెచ్చరించారు.



## ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఓటేశా.. మీరూ ఓటేయండి: కేజ్రీవాల్

### కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ఢిల్లీ సీఎం

'ధరల పెరుగుదల, నియంతృత్వం, నిరుద్యోగితలను గుర్తుచేసుకుంటూ ఓటేశా.. మీరు కూడా పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోండి' అంటూ ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ వాసులకు పిలుపునిచ్చారు. బయట చాలా వేడిగా ఉన్నమాట నిజమేనని, అలాగని ఇంట్లోనే కూర్చోకుండా విధిగా ఓటు వేసి రావాలని అభ్యర్థించారు. శనివారం ఉదయం కుటుంబంతో కలిసి పోలింగ్ బూత్ కు వచ్చిన కేజ్రీవాల్.. లైన్ లో నిలుచుని ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ బూత్ బయట మీడియాతో మాట్లాడారు. తన తండ్రి, తన భార్యా పిల్లలతో కలిసి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నట్లు కేజ్రీవాల్ చెప్పారు. తన తల్లికి తీవ్ర అనారోగ్యం కారణంగా పోలింగ్ బూత్ వరకు రాలేకపోయిందని వివరించారు. రాచరికపు పోకడలతో నియంతృత్వంగా వ్యవహరిస్తున్న వారిని గుర్తుచేసుకుంటూ, పెరుగుతున్న ధరలను, నిరుద్యోగితను దృష్టిలో పెట్టుకుని ఓటు వేశానని తెలిపారు. కాగా, ఢిల్లీ లిక్కర్ పాలసీలో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ ఇటీవల అరెస్టైన విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఆప్ తరఫున ప్రచారం నిర్వహించేందుకు కోర్టు తాత్కాలిక బెయిల్ ఇవ్వడంతో కేజ్రీవాల్ బయటకు వచ్చారు. వచ్చే నెల (జూన్ 1) చివరి దశ పోలింగ్ పూర్తయ్యాక మరుసటి రోజు కేజ్రీవాల్ జైలు అధికారుల ముందు లొంగిపోవాలని కోర్టు సూచించింది.








## వ్యవసాయ విస్తరణ, అధికారులు కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు.. గంభీరావుద పేట్,మండల ప్రజలకు అవగాహన, అధికారుల సూచనలు

రాజన్న సిరిసిల్ల జిల్లా, జనసముద్ర.న్యూస్. ప్రతినిధి.మే25 గంభీరావుపేట, మండలంలోని, పలు గ్రామాల్లో, వ్యవసాయ విస్తరణ, అధికారులు, విత్తనాల కొనుగోటలో, రైతులు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, అవగాహణ కల్పిస్తున్నారు,ఈ సందర్భంగా, ఏఈవోలు. రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ అధికారి గార అలాగే విక్రయ డీలర్లు నాణ్యమైన, విత్తనాలు. రైతులకు అందించాలని. సూచించారు, అధీకృత లైసెన్సెడ్,విత్తన డీలర్ల వద్ద మాత్రమే, కొనుగోలుచేయాలని, రసీదుతప్పనిపరిగా,తీసుకోవాలని, తీసుకున్న, రసీదుమీద విత్తనము పేరు, రకం. కంపేనీ పేరు, లాట్ నెంబర్, ద్వారా. ఉండేటట్లు,చూచుకోవాని. తెలిపారు, వి త్తన ప్యాకెట్, మద్దతు. తయారైన, తేదీ, కాలం.మూగిలిన తేది.చూసుకోవాలి, గ్రామాలలో తక్కువ, ధరకు, ఎక్కువ ధరకు, అమ్మే వారి వివరాలు, వ్యవసాయ అధికారులకు, తెలియ జేయాలి,పక్క జిల్లా. నుండి. పక్క రాష్ట్రాల నుండి,తీసుకొచ్చి, ఎవరైనా.నకిలీ విత్తనాలు. లూస్..విత్తనాలు, అమ్మిన.చో. మాకు, తెలియజేయాలి. ఇట్లు, వ్యవసాయ శాఖ, గంభిరావు పేట



## అంతు చిక్కని వ్యాధి తో 12 ఆవుల మృతి

మహబూబాబాద్ జనసముద) 25 మే శనివారం గంగారం మండలం గంగారం గ్రామంలో గత వారం రోజుల వ్యవధి లో 12 ఆవులు మృత్యువాత పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివరాలు ఇలా ఉన్నాయి. నిన్న సిద్దబోయిన కాంతారావు కు చెందిన ఆవు దూడ మృతి చెందింది నాలుగు రోజుల క్రితం జెజ్జారి కృష్టయ్య ఆవు 1 జేజ్జరి సమ్మయ్య లేగ దూడ 1 జెజ్జారీ లక్మయ్య వి 2 లేగ దూడలు జేజ్జారి కన్నయ్య ఎద్దు 1 ఇంక పలువురి ఆవులు లేగ దూదలు మృత్యు వాత పడ్డాయి అని రైతులు తెల్పుతున్నారు రైతులు ఏమి రోగం వస్తుందో తెలియక ఆందోళన చెందుతున్నారు పశువుల వైద్యులు స్పందించి వాటికి వస్తున్న రోగం ఎంటో గుర్తించి తగిన వైద్యం కానీ టీకాలు కానీ వేసి తమ పశువులను కాపాడాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు అలాగే గంగారం మండలం లో పసు వైద్య శాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## డివైడర్ ను డీ కొన్న ఆర్టీసీ బస్సు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మే 25: రిపోర్టర్ సతీష్ పల్లె హుజురాబాద్ పట్టణం కేంద్రంలో గల వరంగల్ రోడ్డు పెట్రోల్ పంపు వద్ద టీ స్ ఆర్ టి సి లహరి బస్సు డివైడర్ ను డీ కొట్టింది..స్థానికుల వివరాల ప్రకారం..వరంగల్ నుంచి నిర్మల్ వెళ్తున్న బస్సు శనివారం ఉదయం డివైడర్ ను డీ కొట్టింది..దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది..ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు..దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది..పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

## నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ బాలస్వామి



జన సముద్రం న్యూస్, మే 25, (మెదక్) ఉమ్మడి జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను, ఎరువులు నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బాలస్వామి హెచ్చరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక లాంటి వాడని గుర్తు చేశారు ఆరుగాలం కష్టించి శ్రమించి దేశం కడుపు నింపే రైతులను మోసం చేస్తూ కొంతమంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి వారిని అప్పుల కుప్పల్లోకి నెట్టుతున్నారని ఆరోపించారు

## ఏడుపాయల దివ్య క్షేత్రంలో దుర్గాభవానికి పూజలు



జన సముద్రం న్యూస్, మే 25, (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల దివ్య క్షేత్రంలో వనదుర్గ భవాని మాతకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి గంగాజలంతో అభిషేకం చేసి ప్రత్యేక అలంకరణలో వేదక్తంగా విశేష పూజలు చేపట్టారు అనంతరం అమ్మవారిని భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు

## నేరేడు గొమ్ము మండలం ఎం పి పి వాంకునవత్ బిక్కు నాయక్ ఘనంగా సన్మానం

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన నేరేడుగొమ్ము మండలం ఎంపీపీ వాంకునావత్ బిక్కు నాయక్ ఘనంగా సన్మానం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:25 దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో నూతనంగా ఎన్నికైన నేరేడుగొమ్ము ఎంపీపీ వాంకునావత్ బిక్కు నాయక్ ను వ్యక్తిగతంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ... చిన్ననాటి నుంచి విద్యార్థి సంఘం నాయకులుగా గిరిజన తండాలో పుట్టి పెరిగి కాంగ్రెస్ వాదిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముందుండి తెలంగాణ రాష్ట్ర అవసరతను గిరిజనులకు వివరించి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి నడిపిన వ్యక్తి అనేక రకమైన గిరిజన సమస్యలపై పోరాటం చేసి బంజారా సేవ సంఘంలో బాగా పనిచేసిన వ్యక్తికి నేడు ఎంపీపీ కావడం గర్వకారణం అని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు పొంది సంఘానికి, సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి సంఘ సేవకి తోడ్పడాలని కోరారు. సన్మానం చేసిన వారిలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,



స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి, ముదిరాజ్ సంఘం మండల మరియు పట్టణ అధ్యక్షులు రాచ మల్ల నాగయ్య, రుద్ర వీణ రిపోర్టర్ పులిజాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి

**పెండింగ్ లో ఉన్న 6 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్ ను తక్షణమే విడుదల చేయాలి.**

**ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి.**

**ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.**

**విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను కాపాడాలి.**

### PDSU తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ




జన సముద్రం న్యూస్ కరీంనగర్ మే25: రిపోర్టర్ సతీష్ పల్లె PDSU ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగింది. పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అధ్యక్షతన ఈ సమావేశానికి రాష్ట్ర బాధ్యులుగా పిడిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ వచ్చి మాట్లాడుతూ.సమాజ మార్పుకు కీలకమైన సాధనం విద్య. అందరికీ సమాన విద్యను అందించడం, తద్వారా జ్ఞానాన్ని పరిమళింపజేసి సమాజ పురోగమనానికి దారులు వేయడం ప్రభుత్వాల బాధ్యత. కానీ పాలకులు ఆ బాధ్యతను బాహాటంగా విస్మరిస్తున్నారు. విద్యను మార్కెట్లో సరుకుగా మార్చి వేశారు. పేదలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్ష లాగా చేశారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాల్సిన సామాజిక బాధ్యత నుండి వైదొలుగుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన విద్యను వ్యాపార స్థాయికి దిగజార్చారు.గత పదేళ్ల కేసీఆర్ పాలనలో సుమారు 26 వేల 62 ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, అధికారుల పర్యవేక్షణలేమి కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నది. రాష్ట్రంలో దాదాపు 24 వేల టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 33 జిల్లాలలో 26 జిల్లాలకు జిల్లా విద్యా శాఖ అధికారులు (డి.ఇ.వో.లు) లేరు. 607 మండలాలలో 590 మండలాలకు ఎం.ఇ.వో.లు లేరు. రాష్ట్రంలోని 90 శాతం ప్రాథమిక పాఠశాలలలో ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. రాష్ట్రంలోని 504 జూనియర్ కాలేజీలలో సుమారు 5 వేల పోస్టులు, డిగ్రీ కాలేజీలలో 2,650 పోస్టులు, యూనివర్సిటీలలో 1,868 పోస్టులు ఖాళీగా ఉన్నవి. ఉస్మానియా యూనివర్సిటీలో 1,268 ప్రొఫెసర్ పోస్టులు ఉండగా 848 ఖాళీగా ఉన్నాయి. కాకతీయ యూనివర్సిటీలో 403 ప్రొఫెసర్ పోస్టులు ఉంటే 295 ఖాళీగా ఉన్నాయి. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తొడ్పాటును అందించే స్కాలర్షిప్, ఫీజురియాంబర్స్మెంట్ ఐదు వేల కోట్ల రూపా యలకు పైగా పెండింగ్లలో ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ఉద్దేశపూ ర్వకంగానే నీరుగార్చి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు మేలు చేకూర్చే పనులను చేపట్టింది. నేటికీరాష్ట్రంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. ప్రభుత్వ విద్యా సంస్థల మూలిక సదుపాయాలు కల్పించాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ములకాల మారుతి లోకిని రమేష్ సన్నీ రాజశేఖర్ పవన్ తేజ విష్ణువర్ధన్ బన్నీ గణేష్ రవి కిరణ్ సతీష్ ప్రశాంత్ రాజేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏడుపాయల వనదుర్గాభవాని మాత స్థల-గరుడ పురాణం పుస్తకాన్ని ఆవిష్కరించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి

### భగవంతుడి స్మరణ ముక్తికి మార్గం... మాధవా నందస్వామి




జనసముద్రం న్యూస్ మే 25 (,పాపన్నపేట)తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత అమ్మవారి స్థల క్షేత్రం-గరుడ పురాణం, ఆలయ చరిత్ర పుస్తకాన్ని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధవానంద సరస్వతి స్వామి శనివారం ఆవిష్కరించారు.పాపన్నపేట మండలం నాగసాన్ పల్లి గ్రామ శివారులో కొలువుదీరిన శ్రీ ఉమా కేదారేశ్వర క్షేత్రం లో ప్రతి మాసం జరిగే పూజా కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని ఉమా కేదారేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు మార్గ నిర్దేశం చేశారు. మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ భగవంతుని స్మరణ ముక్తికి మార్గం అన్నారు. ప్రతినిత్యం భగవంతుడికి సేవ చేయటం వల్ల మంచి జరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరి జీవనశైలి మంచి మార్పు వస్తుందన్నారు. డాక్టర్ కావూరి శ్రీనివాస్ రాసిన ఏడుపాయల వన దుర్గా భవాని పుస్తకాన్ని మాధవానంద సరస్వతీ



స్వామి ఆవిష్కరించారు. వనదుర్గామాత స్థల క్షేత్ర పురాణం,గరుడగంగ పురాణం చరిత్ర ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, రామ్ శర్మ ,శ్యామ్ సుందర్ శర్మ, ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శి నర్సింలు గుప్తా, మాజీ డైరెక్టర్ లు ఇంద్రసేనారెడ్డి, యాబన్న సెట్, భూమయ్య సెట్, అశోక్ సెట్, రవీందర్ సెట్, మహేందర్, సాయిబాబా, పార్శ శ్రీనివాస్, గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.



## రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 25: రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్ మండల వ్యవసాయ అధికారి చందుపట్ల సునీల్ కుమార్ అన్నారు. శనివారము హుజూరాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామ రైతులతో సమావేశమై రైతులు విత్తనాల సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. విత్తనాల కొనుగోలు చేసే ముందు కచ్చితంగా బిల్లులు తీసుకోనీ పంట కాలము పూర్తి అయ్యేవరకు అట్టి బిల్లులను భద్రపరచుకోవాలి అన్నారు. విత్తన బస్తలపై ఉన్న కనీసధర కన్నా ఎక్కువ పెట్టి కొనరాదనీ, ఎక్కడైనా తక్కువ ధరకు వస్తున్నాయని తీసుకుంటే పంట దిగుబడి సమయములో నకిలివని తేలితే చాలా నష్టపోతారని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విత్తనాల అమ్ముృవారినీ వ్యవసాయ శాఖ కార్యాలయంలో తెలియపరుస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరము వానాకాలంలో లోతుదుక్కులు చేసుకోవాలని వ్యవసాయ శాఖలో అమలుపరిచే సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జయెందర్, కాంరామస్వామి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పుష్పలత మరియు రైతులు పాల్గొన్నారు



## రైతులు విత్తనాల గడువు కాలాన్ని చూసి కొనుగోలు చేయాలి -ఏవో ప్రభాకర్ రెడ్డి

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:మే 25:రైతులు విత్తనాల గడువు కాలాన్ని చూసి కొనుగోలు చేయాలనీ,నకిలీ పత్తి విత్తనాల కొనుగోల పై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఏవో ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గంపలపెల్లి,బలరావుపేట్, మిట్టపల్లి, ఉత్కూర్, మోదెల,హన్మంతు పల్లి గ్రామాలలో రైతులకు నకిలి విత్తనాలు కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు ను తప్పని సరిగా తీసుకోవాలన్నారు. విత్తన పాకెట్ బిల్లు ను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన పాకెట్ మీద తయారైన తేది, కాలం ముగిసే తేది చూసుకోవాలి.గ్రామాలలో తక్కువ ధర కు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మండల వ్యవసాయ అధికారికి తెలుపాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్ రెడ్డి, ప్రసన్న,ఇర్ఫాన యష్మీన్, శ్రీనివాస్,అనుష రైతులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రిసిటీ బిల్ కలెక్టర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సి ఐ టీ యు జిల్లా సహాయ కార్యదర్శి . నల్ల వెంకటయ్య. డిమాండ్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:25ఎలక్ట్రిసిటీ బోర్డ్ లో పనిచేయుచున్న బిల్ కలెక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎలక్ట్రిసిటీ బోర్డ్ డి ఈ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ బోర్డులో గత 25 సంవత్సరాలుగా బిల్లు కలెక్టర్ గా ప్రజలకు సేవలు అందిస్తు. చాలిచాలని వేతనాలతో వారి కుటుంబాలు గడవక ఇబ్బందులకు గురవుతున్నారని ,వారికి వెంటనే ప్రభుత్వం జీవో నెంబర్ 11 ప్రకారం కనీసం వేతనాలు అందించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈనెల 28న నల్లగొండ ఎస్ ఈ కి వినతిపత్రం సమర్పిస్తున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారు సి ఐ టీ యు నాయకులు బిజిలి లింగయ్య. బిల్ కలెక్టర్ల సంఘం నాయకులు టి లక్ష్మయ్య. ఎమ్ పర్వత రెడ్డి. బి వెంకటమ్మ. కలీం బాబా. ఎస్ నాగేష్. జై జగన్. ఎన్ ప్రవీణ్. వెంకటయ్య. .దివ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించండి



జన సముద్రం న్యూస్ మే 25:రిపోర్టర్ సతీష్ పల్లెఎన్నో విమర్శల మధ్య ఒక సామాన్యమైన వ్యక్తి నేటి యువతకి ట్రెండ్ సెట్టర్ గా మారడం అనేది ఈ పోటీ ప్రపంచంలో అంత ఆషామాషీ కాదు.దాని వెనుకాల ఎంతో కృషి ఉండాలి.అంతకు మించి భవిష్యత్ లో వచ్చే విమర్శలను సహించే హృదయం ఉండాలి.ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకునేటప్పుడు ప్రజల భావోద్వేగాలను,నియంతృత్వంగా మారిన రాజకీయ ఉన్మాదాన్ని, సహచర మీడియా పోటీ ప్రపంచపు ఒత్తిడి, అన్నింటికీ మించి అభద్రతలోకి పోతున్న కుటుంబ పరిస్థితి కొద్దిగా మన గమ్యాన్ని,మన మాట తీరును మారేలా చేస్తుండచ్చు, మార్చవచ్చు కానీ అంతిమంగా మన లక్ష్యాన్ని మాత్రం మార్చకూడదు. మారకూడదు. ఒక ప్రశ్నను చంపాలని చూసిన గత ప్రభుత్వ%శీ% ఎన్నో నిర్బంధాలను పెట్టిన,మానసికంగా ఎంతో వేధించిన ,ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎన్నో గాలి వానలకు,తుఫానులకు తట్టుకొని నిలబడే తాటిచెట్టు జీవితాన్నే తన ఎదుగుదలగా మార్చుకొని నిలబడుతున్న వ్యక్తి తీన్మార్ మల్లన్నవిమర్శించే ప్రతిఒక్కరు ఆయనలాగా బ్రతకండి.విమర్శలు ఏవిధంగానైన,ఎలాగైనా ఉండని మీ విజయమే సమాధానం కావాలి,విమర్శకులకు అదే తీన్మార్ శబ్దంగా మారాలి.నిర్బంధాల మధ్య సేవాగుణాన్ని చూడని వారికి కనువిప్పు కావాలి.వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్స్ %మీజ% అభ్యర్థిగా మరో సారి వస్తున్న తీన్మార్ మల్లన్న....ఈసారి ఓటమి కోసం కాదు.... భారీ మెజారిటీ కోసం.



## ~~మొగళ్ళపు చెన్నకేశవరావు~~

### ~~ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్నకు మద్దతుగా ప్రచారం~~

జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట పట్టణంలోని వ్యవసాయ, సహకార %a% మార్కెటింగ్ మరియు జోలి శాఖ మాత్యులు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, మరియు,. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగ ళ్ళపు చెన్నకేశవరావు ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అశ్వారావుపేట పట్టణంలో డోర్ టు డోర్ ప్రచారం క్యాంపెనింగ్ లో పాల్గొన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి నార్లపాటి రాజశేఖర్ అశ్వారావుపేట మండలం కో ఆప్షన్ నాయకులు. ఎస్.కె పాషా . సత్యవరపు బాలయ్య వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు పాషా సారీఫ్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బిజెపి ప్రచారం

యాదాద్రి భువనగిరి జిల్లా మే.25జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టభద్రులను కలిసి వారి అమూల్యమైన ఓటును ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భా జా పా గెలుపు ఖాయం పార్టీ శ్రేణులు డోర్ టు డోర్ ప్రచారం

### ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న కార్య కర్తలు

### గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి గెలుపు ఖాయం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:25 భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణంలో పలు హాస్పిటల్స్ మరియు డోర్ టు డోర్ తిరిగి ఎమ్మెల్సీ పట్టభద్రుల కలిసి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి ఒకటో నెంబర్ పై మొదటి ప్రాధాన్యతఓటును వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ ,జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చి ఐదు నెలల గడుస్తున్న హామీ ఇచ్చిన పథకాలు నేటికీ నెరవేరలేదు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించాలి కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలో మూడోసారి అధికారం చేపట్టడం ఖాయం.దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బిజెపి ప్రభుత్వానిదే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మిగిలింది .కాంగ్రెస్ ప్రభుత్వంలో చీలికలు మొదలైనవి .సివిల్ సప్లై శాఖలో 800 కోట్లు కుంభకోణం జరిగింది



.దీనిపై సమగ్ర విచారణ జరపాలి .జూన్ 4వ తేదీన వచ్చే పార్లమెంటు ఫలితాల్లో 400 సీట్లు గెలుచుకోవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్ ,సముద్రాల సహదేవ్, రెడ్డి శంకర్ ,సందీప్ ,జూలూరు శ్రీను ,సుమన్ తదితర పాల్గొన్నారు

# భూ దందాలకు దూరం ఎమ్మెల్యే పేరు వాడకం ఆరోపనల పై ఆరా తీస్తా

జనసముద్రం ప్రతినిధి, మే 25, భూ దందాలకు తమ ఫ్యామిలీ దూరమని ఎలాంటి ఆరోపణలు వచ్చిన వెంటనే సాల్వ్ చేసుకుంటానని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ అన్నారు. దేవుడు ఆశీర్వాదంతో తన తండ్రి పేరు ప్రఖ్యాతలతో తాము సెటిల్ అయ్యామని సంపాదించుకోవడానికి మేము రాజకీయాలకు రాలేదని ప్రజలకు సేవ చేయడమే నాయకుని లక్షణం అని అలాంటి వాళ్లే రాజకీయాల్లోకి వస్తారని అన్నారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలు సమస్యలపై స్పందిస్తూ సింగరేణి హాస్పిటల్ మూసివేతపై , మరియు సింగరేణి క్వార్టర్స్ లలో కరెంట్ కటింగు, నిటి సరఫరా నిలిపివేతలపై సింగరేణి అధికారులతో మాట్లాడతానని అన్నారు. పత్రిక మిత్రులు అడిగిన ప్రశ్నలకు సున్నితంగా సమాధానం ఇస్తూ తమ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయిందని ఇక్కడ పరిస్థితిలు అర్థం చేసుకోవడానికి కాస్త సమయం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఓపెనింగ్ ఎప్పుడు అని అడగగా వాస్తు ప్రకారం గదులు ఏర్పాటు చేస్తున్నామని ఆగస్టులో క్యాంప్ ఆఫీస్ ప్రారంభం అవుతుందన్నారు. వారానికి రెండు రోజులు బెల్లంపల్లిలోనే ఉంటానని నేరుగా వచ్చి కలవచ్చని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడం పట్ల రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, అలాగే డాక్టర్లు సిబ్బంది యొక్క చరవాణి నెంబర్లు డిస్ప్లే చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎలక్షన్ కోడ్ అయిపోవడంతోనే చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని మండలాలలో భూ దందాలు చేసే నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శులను బెదిరిస్తున్నారని అక్రమ వెంచర్లకు ఇంటి నెంబర్లు పర్మిషన్లు ఇవ్వాలని అంటున్నారని



తెలపడంతో అలాంటి వారిని నేను సపోర్ట్ చేయనని నాయకుడంటే ప్రజలకు సేవ చేస్తూ ఉండాలని ఇలాంటి అక్రమ దందాలు చేయడానికి రాజకీయాల్లోకి రాకూడదని అన్నారు. బెల్లంపల్లిలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని టాస్క్ ఫోర్స్ టీం ఏమైందని ప్రశ్నించడంతో త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విలేకరులతో ముఖాముఖి పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తుమ్మల యువసేన అధ్యక్షులు నార్లపాటి రాజశేఖర్

### ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్నకు మద్దతుగా ప్రచారం

జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట పట్టణంలోని వ్యవసాయ %a%, సహకార మార్కెటింగ్ మరియు జోలి శాఖ మాత్యులు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, మరియు,. తుమ్మల యువసేన అధ్యక్షులు నార్ల పాటి రాజా శేఖర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ " అశ్వారావుపేట పట్టణంలో డోర్ టు డోర్ ప్రచారం క్యాంపెనింగ్ లో పాల్గొన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగ ళ్ళ పు చెన్నకేశవరావు జేష్ట సత్యనారాయణ చౌదరి అశ్వారావుపేట మండలం కో ఆప్షన్ నాయకులు. ఎస్.కె పాషా . బాలయ్య దేవరాజు పాషా సారీఫ్ బాజీ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బల్క్ ఎస్ఎంఎస్ లపై

### నిషేధం:జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు



యాదాద్రి భువనగిరి జిల్లా మే.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-ఎమ్మెల్సీ ఉపఎన్నిక కోడ్ నేపథ్యంలో శనివారం సాయంత్రం 4 గంటల నుంచి ఈనెల 27 సాయంత్రం 4 గంటల వరకు రాజకీయపరమైన బల్క్ ఎస్ఎంఎస్ లపై నిషేధం విధిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు తెలిపారు.ఉపఎన్నిక పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపొద్దన్నారు.కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



## నూతన విద్యా సంవత్సరం క్యాలెండర్ విడుదల

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 25 మే తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ (షెడ్యూలు) విడుదలైంది.జూన్ 12న పాఠశాలలు తిరిగి తెరచుకొనున్నాయి.ఏప్రిల్ 23 వరకు కొనసాగుతాయి.2025 ఫిబ్రవరి 28 లోపు టెన్త్ ప్రిఫైనల్, మార్చిలో ఫైనల్ పరీక్షలు ఉంటాయి.అక్టోబర్ 2 నుండి 14 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుండి 27 వరకు క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుండి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి.పాఠశాలలు ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:45 వరకు ఉన్నత పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ,మే,26(జనసముద్రం న్యూస్) వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో గత మూడు రోజుల క్రితం గడిగ రాములు అనారోగ్యంతో మృతి చెందారు ఈరోజు ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి .4000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్ అదేవిధంగా మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్ కింటల్ బియ్యం ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మైసయ్య,బచ్చలకూర శ్రీను,లాలయ్య,రాజు,యం.డి ఆలీ, కుమారు శ్రీను,వెంకటయ్య, వెంక ట య్య, జంగయ్య,పెంటయ్య,మల్లయ్య,జంగయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు






## విత్తనాలు కొనుగోలులో

### అవగాహన సదస్సుతీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎల్కతుర్తి మే 25 జన సముద్రం న్యూస్ ఈరోజు ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ జిల్లుల గ్రామాలలో వ్యవసాయ శాఖ %ూవశీ% తిరుపతిగారు WWF-INDIA (BCI%) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం సిబ్బంది రఘు,లత గార్ల విత్తనాల కొనుగోలు విషయంలో మరియు వేసవి దుక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి గారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, దుకాణదారుని అడ్రస్, పేరు,సీడ్ లైసెన్స్ నంబరు, జిఎస్టి నంబరు, మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా అంగీకరించాలని రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు,గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని తెలపడం జరిగింది.ఉత్తమ పత్తి యాజమాన్య పథకం క్షేత్ర సిబ్బంది రఘు మాట్లాడుతూ రైతులు వేసవి దుక్కులు,భూసార పరీక్షలు చేసువాలని తెలపడం జరిగింది.

# జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 25 మే భారీ పేలుళ్లపై శ్వేత పత్రం విడుదల చేయాలి. కరీంనగర్ జిల్లాలో గతంలో జరిగిన భారీ పేలుళ్లపై జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ)ని కలిసి శ్వేత పత్రం విడుదల చేయాలని వ్యాపారవేత్త, సోషల్ వర్కర్ ఎం. శ్రీనివాస్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.గత 2022 సెప్టెంబర్ 3, 4 తేదీలలో 40వ డివిజన్ వావిలాలపల్లి ఎస్వీ రెసిడెన్సి ఎదురుగా గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన భారీ పేలుళ్లు జరిపినారు.దానికి కారకులు ఎవరు.. బాధ్యులు ఎవరు.. పేలుళ్లకు వినియోగించిన లైసెన్స్ కలిగిన వ్యక్తి ఎవరు.. ఆ పేలుళ్ల వల్ల స్థానికులకు ఎలాంటి నష్టం జరిగింది.మరీ ముఖ్యంగా ఆ పేలుళ్ల పక్కనే ఉన్నటువంటి రమాదేవి ఇంటికి ఎలాంటి ఆస్తి నష్టం ఏర్పడింది, స్థానికులకు వారు ఎలాంటి సమాచారం ఇచ్చారు, ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు, ఆ పేలుళ్ల వల్ల మాకు అభ్యంతరం లేదని స్థానికులు ఎంతమంది ఎన్వోసీ ఇచ్చారు. పేలుళ్ల కొరకు ఎన్ని శాఖల అనుమతులు తీసుకున్నారు, ఆయా శాఖల అనుమతి పత్రాలు అనంతరం పరిణామములో ఎంతమంది ఫిర్యాదులు చేశారు.వాటి యొక్క కాపీలు పక్కనే ఉన్నటువంటి ప్రత్యక్ష సాక్షులైనటువంటి వారిని ఎవరెవరు ఏ విధంగా బెదిరించారు, ఎవరి బాధ్యత ఎంత.. పేలుళ్ల ప్రాంతాల పక్కనే నివాసం ఉంటున్న రమాదేవి



కుటుంబ సభ్యులను ఏ విధంగా తీవ్ర ఒత్తిడి చేసినారు.ఎస్వీ రెసిడెన్సి యొక్క సిసి ఫుటేజ్ లో స్థానికంగా ఉన్నటువంటి సీసీ ఫుటేజీలు ముఖ్యంగా ఇంటి నెంబరు 3-7-734 అండ్ 3-7-735నాటినుండి నేటి వరకు సిసి ఫుటేజీలు వాటిలో అన్నింటిపై విచారణ చేసి అన్ని కోణాల్లో పరిశీలించి శ్వేత పత్రం విడుదల చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కి వ్యాపారవేత్త సోషల్ వర్కర్ ఎం. శ్రీనివాస్ కోరడం జరిగింది. కుమార్, ఎస్. తిరుపతిరెడ్డి. ఏ. నాంపల్లి, ఆర్. భాస్కరాచారి తదితరులు వేరువేరుగా శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు.వాటన్నింటినీ బహిర్గతం చేయాలని "డిమాండ్" చేశారు.




## బడి బాధ్యత గ్రామపంచాయతీలదే

యాదాద్రి భువనగిరి జిల్లా మే.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి జిల్లాలో గ్రామ పంచాయతీల సిబ్బందితో అధికారులు పాఠశాలలను శుభ్రంగా ఉంచుతున్నారు.వేసవికాలం ముగిసే వరకు పాఠశాలల పరిశుభ్రత బాధ్యత గ్రామపంచాయతీలదేనని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.పాఠశాలకు వేసవి సెలవులు రావడంతో పాఠశాలలో అపరిశుభ్రత నెలకొంటుందని ఆ పాఠశాలలు తెరుచుకునేంతవరకు గ్రామ పంచాయతీల బాధ్యత కావడంతో పాఠశాలలను శుభ్రంగా ఉంచుతున్నారు.



## నేరుడు గోమ్ము ఎం పి పి గా వాంకునవత్ బిక్కు నాయక్

### ప్రమాణ స్వీకారం చేసిన ఎం పి పి, వైస్ ఎం పి పి ఇస్లావత్ సరోజ సంతోష్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:25నేరేడుగొమ్ము ఎమ్ పి పి గా వాంకునవత్ బిక్కు నాయక్,వైస్ ఎమ్ పి పి గా ఇశ్లావత్ సరోజ సంతోష్ శుక్రవారంనేరెడుగొమ్ము ఎమ్ పి డి ఓ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొని ఎమ్ పి పి దృవీకరణ పత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ను మరియు బిక్కు నాయక్ ను శాలువాలతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పాప నాయక్, రమేష్ నాయక్ ,రవి, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు



## అమ్మఆదర్శ పాఠశాలపనులపై కలెక్టర్ సమీక్ష సమావేశం

జన సముద్రం న్యూస్, మే 25, (మెదక్ ) మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా స్కూల్లోల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, నీటి వసతి విద్యుత్ సౌకర్యాలు అధికారులకు పలు సూచనలు చేశారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగుదొడ్లలో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు



## బాధితులను ఆదుకోవాలని ఎమ్మార్వో కు వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా మే.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం ఏటీబీ తండాలో నిన్న రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షానికి ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకోవాలని భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈదురుగాలు భారీగా వేయడంతో ఇంటి పైకప్పు ఊడిపోయి తీవ్రంగా నష్టపోయామన్నారు.నష్టపోయిన తమకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు.



## విత్తనాల కొనుగోలు విషయంలో జాగ్రత్త

### వ్యవసాయ శాఖ అధికారి మంజుల

వెల్దండ,మే,26(జనసముద్రం న్యూస్) వెల్దండ మండలంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నగర గడ్డ తండా,వెల్దండ,పెద్దాపూర్, బర్కత్ పల్లి, తిమినోనిపల్లి, పోతేపల్లి,కొట్ర, రైతు వేదికలలో నిర్వహించిన సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మంజుల మాట్లాడుతూ వానకాలం సీజన్ కి సంబంధించిన విత్తనాల కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా కొనుగోలు చేయాలని తెలిపారు, అలాగే అదికృత(లైసెన్స్) ఉన్న డీలర్ల వద్దనే రైతు విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు, మరియు రైతులు తీసుకున్న విత్తనాలకు రసీదు తప్పనిసరి తీసుకోవాలని రైతులను కోరారు, అలాగే తీసుకున్న రసీదు పై విత్తనాల కంపెనీ పేరు రకము ల్యాబ్ నెంబరు ధర వివరాలు ఉండేలా రైతులని చూసుకోమని అన్నారు, ప్రతి విత్తనాల ప్యాకెట్ పై తయారైన తేదీ మరియు ముగిసిన తేదీ చూసుకోవాలని రైతులకు చెప్పారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

### ప్రతి ఒక్క పట్టభద్రులను కలుస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి ప్రతినిధి మే 25 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక మెయిన్ రోడ్డుపై ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులు కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వారిని కోరారు.ఈ సందర్భంగా చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హారు గారెంటీలే కాక ఆగస్టులో రెండు లక్షల రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాలు ఇందిరమ్మ ఇల్లు ప్రవేశ పెట్టనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 5 తర్వాత బిఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందని జోష్యం తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి తలంచి పట్టభద్రులు కాంగ్రెస్ బలపరిచిన తీన్మార్ మనలకు మొదటి ప్రాంతం ఓటు



వేసి గెలిపించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో..... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ జిల్లా నాయకులు ఓరిగంట సత్యనారాయణ పెండం రామ్మూర్తి నవీన్ రెడ్డి రాంబాబు యాదవ్ గంగరాజు యాదవ్ కటకం వెంకటేశ్వర్లు ముత్యాల వెంకన్న కటకం సూరయ్య కటకం కిష్టయ్య బొంకూరు సుమన్ రంజిత్ బొంకూరి రమేష్ బొంకురి నాగయ్య అబ్దుల్లా మాచర్ల అనిల్ యాకన్న అబ్దుల్లా అక్కినపల్లి రాములు అక్కినపల్లి నరేష్ వీరబోయిన రాములు యాదవ్ నాయకులు పాల్గొన్నారు



## ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి మే 25 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి కేశవాపురం కాశి తండా సింగారం తండా గుడి తండా సంగే%శీ% కొత్తగూడెం గ్రామాలలో పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థిస్తూ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ... మేధావులు విద్యావంతులు యువత పట్టభద్రులు నిరుద్యోగులు ఆలోచించి నీ మొదటి ప్రాధాన్యత ఓటు ఏనుగుల రాకేష్ రెడ్డికి వేసి చట్టసభలకు పంపించండి అని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు అయినా గాని అభివృద్ధి శూన్యం కరెంటు కోతలు రైతులకష్టాలు రుణమాఫీ లేదు రైతు బంధు లేదు మాటల ప్రభుత్వం మాటలతోనే పూట గడుపుతున్నారని ఎద్దేవా చేశారు రాకేష్ రెడ్డిని గెలిపించుకుంటే ప్రభుత్వం మీద తన దిక్కార స్వరాన్ని వినిపించి నిరుద్యోగుల సమస్యలు ఉద్యోగుల సంక్షేమం గురించి శాసనమండలిలో మాట్లాడుతాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో... జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ మల్యాల రాములు ఎంపీటీసీ ఎలేజర్ కవిత తూ%శీ% వెంకన్న మల్లపాక రాములు గుడిపాటి వీరయ్య గోపి నాయక్ నాగో నాయక్ గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## ఆక్రమణకు గురౌతున్న చెరువులు

### పట్టించుకోని రెవిన్యూ,ఇర్రిగేషన్ అధికారులు

### సాగు భూములు గా మారుస్తున్న అక్రమార్కులు.

జన సముద్రం న్యూస్,మే 25 పుల్లల చెరువు. మండలంలో ప్రభుత్వ భూముల ను కబ్జా చేస్తూనే వున్నారు.అక్రమార్కులు తాగునీటి చెరువులను సైతం వదలడంలేదు.మండలంలోని చెరువుల ను అక్రమార్కులు ఆక్రమించుకొని వాటిని సాగుచేసి పంట భూములుగా మార్చుతున్నారు.చేరువులతో పాటు వాగులు,కుంటాలను సైతం ఆక్ర మిస్తున్నారు. కానీ రెవిన్యూ, ఇర్రిగేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు .చెరువులు, కుంటల వల్ల ప్రజలకు,పశువులకు తాగునీరండు తుందని ,లాంటి చెరువులను ఆక్రమించడమేమితని ప్రజలు ఆరోపిస్తున్నారు.చెరువులను ఆక్రమించు కొని ,వాటిలో బోర్లు వేసి ఆచేరువులలో పంటలను సాగుచేస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎక్కువ చెరువులు ఆక్రమణకు గురవుతున్న ,చెరువుల ఆక్రమణకు నియంత్రించడంలో రెవిన్యూ,ఇర్రిగేషన్ అధికారులు విఫలమయ్యారని ప్రజలు ఆరోపిసు_న్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికయినా చెరువులు,కుంటలు,వాగుల ఆక్రమణ ను అరికట్టాలని మం డల ప్రజలు కోరుతున్నారు.



## బహిరంగ సభలు సమావేశాలు ప్రచారాలు బంద్:జిల్లా ఎన్నికల అధికారి

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు,ప్రచారాలు నిర్వహించడం నిషేధమని శనివారం జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు తెలిపారు.ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్లగొండ శాసనమండలి పట్టబద్రుల ఉపఎన్నికకు ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



## భువనగిరిలో డేంజర్ జోన్ లో ఉన్న ఫ్యూజ్ బాక్స్ లు మార్పు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలోని డేంజర్ జోన్ లో ఉన్న ఫ్యూజ్ బాక్సులను శనివారం అధికారులు మారుస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిలో ఉన్న బాక్సును తొలగించి నూతన ఫ్యూజ్ బాక్స్ లను అమర్చుతున్నారు.ఇటీవల కొద్ది నిమిషాల పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్కు అంతరాయం కలగడంతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు పూర్తిగా అప్రమత్తమయ్యారు.వినియోగదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ను అందిస్తామన్నారు.

## కోడగడ్డలో ఇంటింటి ప్రచారం

### నూతనకి మధుసూదన్ రావు. నల్లబెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో



మహబూబాబాద్ జిల్లా గార్ల బయ్యారం ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 25 నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు కోట గడ్డ గ్రామపంచాయతీ నందు ఇంటింటి ప్రచారంలో ఇండియా కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నమల్లన్నకే ప్రథమ ఓటు వేసి గెలిపించగలరని కోరుతూ ఇంటింటి ప్రచారంలో నూతకి మసూదన్ రావు నల్లబెల్లి శ్రీనివాస్ కిన్నెర కమలాకర్ కిన్నెర ఉమారాణి కాయం వీరలక్ష్మి గుంపెని లలిత గుంపని ఎస్ కే యాకూబ్ పాషా కిన్నెర దేవి అనిత పాల్గొనడం జరిగింది

# తులసీ మరణం అంగన్‌వాడీ ఉద్యోగులకు తీరనిలోటు

## అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ




జనసముద్రం న్యూస్, డాబాగార్డెన్స్,విశాఖపట్నం,మే25, అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులు వై.తులసీ అకాలమరణం అంగన్‌వాడీ ఉద్యోగులకు తీరనిలోటు అని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలకోసమే కాకుండా మొత్తం కార్మికవర్గ సమస్యలకు అండగా అంగన్‌వాడీ యూనియన్ ముందునడిపిన ఘనత తులసీదని కొనియాడారు. శనివారం మధ్యాహ్నం డాబాగార్డెన్స్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వై.తులసీ సంస్మరణ సభ అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పి.మణి అధ్యక్షతన జరిగింది. సభకు ముందు తులసీ చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరావమ్మ, బేబీరాణీ, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవి, బృందా, పద్మ, శోభ, వెంకటలక్ష్మి, తులసీ భర్త శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, కుమారుడు దిలీప్, కుమార్తె స్వాతిలు పూలమాలవేసి నివాళర్పించారు. సుబ్బరావమ్మ, నరసింగరావులు మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలకు సిద్ధంకావడమే ఆమెకు ఇచ్చిన నిజమైన నివాళని అన్నారు. తులసీ ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి జిల్లా అధ్యక్షురాలు స్థాయికి వెళ్లిందన్నారు. జనవరిలో జరిగిన 42రోజులు సమ్మె పోరాటం మొత్తం కార్మికవర్గం యొక్క మద్దతును కూడగట్టడంలో సిఐటియు నిర్ణయాన్ని తూ.చ. తప్పకుండా అమలు చేయడంలో మంచి కృషి చేసారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా, బెదిరింపులకు దిగినా ప్రజల యొక్క మద్దతును కూడా పొందే విధంగా ఉద్యమానికి నాయకత్వం వహించారన్నారు. ఆమె చేసే ఉద్యమానికి తన కుటుంబ సభ్యులు కూడా అండగా నిలవడాన్ని గుర్తుచేసారు. రాబోయే కాలంలో సమ్మె పోరాటం సందర్భంగా రావాల్సిన జివోలు, హక్కులను సాధించడంతో పాటు అంగన్‌వాడీ కార్మికులందర్నీ రాజకీయంగా చైతన్యం తీసుకురావడం, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరపడమే ఆమెకు ఇచ్చిన నిజమైన నివాళన్నారు. ఆమె హఠాత్తు మరణం యూనియన్‌కే కాకుండా విశాఖ కార్మిక వర్గానికి, ప్రజాఉద్యమాలకు తీరని లోటు. ఆమె మరణానికి సంతాపం తెలియజేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.వెంకటరెడ్డి, యు.రాజు, టి.నూకరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, మేరీ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సంతోష్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డనేషన్ కో కన్వీనర్ కె.ఎం.కుమార్ మంగళం, సిపిఎం మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కామేశ్వరి, పూర్ణిమ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.చంటి తదితరులు పాల్గొని తులసీతో ఉన్న బంధాన్ని గుర్తుచేసారు.



## లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 25 మహబూబాబాద్ నియోజకవర్గం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోనీ 14 వార్డులోశ్రీ లక్ష్మీనరసింహస్వామి మూడవ కళ్యాణ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యే నీ 14వ వార్డు కౌన్సిలర్ పోతురాజు శాలువతో సత్కరించారు ఈయొక్క దైవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ఆ ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య 14వ వార్డు కౌన్సిలర్ పోతరాజు యూత్ నాయకులు వినయ్ వివిధ వార్డు నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.




## విద్యార్థి చరణ్ ను ఘనంగా సన్మానించి 5వేలు ప్రోత్సాహం అందించిన ఎమ్మెల్యే

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కొలిమికుంట గ్రామానికి చెందిన ఏ గోళ్ళపు చరణ్ తండ్రి ఏగొల్లపు మల్లేశం కూలి వృత్తి చేసుకుంటూ కిరాణా షాపు నడుపుతూ చరణ్ ను చిన్నప్పటి నుంచి గవర్నమెంట్ స్కూల్లో చదివిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు చరణ్ ఐఏఎస్ కావాలనే లక్ష్యంను దృష్టిలో పెట్టుకొని రుక్మాపూర్ మోడల్ స్కూల్ యందు పదవ తరగతిలో 10 జిపిఏ ఉత్తీర్ణత సాధించాడు ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమన్న చరణ్ ని ఘనంగా సన్మానించి 5000 రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వడం జరిగింది. రాబోయే కాలంలో ఐఏఎస్ సాధించాలని ఎమ్మెల్యే కోరారు. నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు సహాయం చేసిన ఎమ్మెల్యేకి చరణ్ తండ్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ రెండో వార్డ్ సభ్యులు ఆకుల సురేష్ ఎస్సీ మండల ప్రధాన కార్యదర్శి వడ్లూరి నాగరాజు నాయకులు బొంగొని నాగరాజు పాల్గొన్నారు.

## పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై హత్యాయత్నం కేసు

### కాకతీయన్యూస్ ,మే25, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, రెంటచింతల



మాచర్ల నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై హత్యాయత్నం కేసు నమోదైంది. టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెంటచింతల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 13న పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేస్తుండగా.. అడ్డుకోబోయిన తనపై దాడి చేసినట్లు శేషగిరి ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా హైకోర్టు ఆదేశాలున్నా పిన్నెల్లిపై మరో తప్పుడు కేసు పెట్టారని వైసీపీ మండిపడుతోంది.

## జె.సి.ప్రభాకర్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన జూలకంటి



జనసముద్రంన్యూస్,మే25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి కి మాచర్ల నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఆలాగే ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలని, మీరు ప్రజా జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరు కుంటు న్నానని అన్నారు.



## పాపిరెడ్డి పల్లె గంగమ్మ జాతర ఏర్పాట్లు

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మే 25ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు పంచాయతీపాపిరెడ్డి పల్లె ప్రధాన రోడ్డు పక్కన ఉన్న కీర్తిశేషులు అలసాని గంగయ్య రైస్ మిల్లు సమీపంలో ఉన్న గంగమ్మ తల్లి పెద్ద వేప చెట్టు గంగమ్మ గుడి భక్తులు కోర్కెలు తీరుస్తున్న రాగి చెట్టు సమీపంలో ఉన్న మినీ గుడి సమీపంలో ఉన్న శ్రీకృష్ణ దేవాలయం ప్రధాన బస్సు రోడ్డు పక్కన ఉన్న గంగమ్మ తల్లి వేప చెట్టు గంగమ్మ గుడి వద్ద 02/06/2024 ఆదివారం రోజున గంగమ్మ జాతర ఏర్పాట్లకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నట్లు గంగమ్మ దేవాలయం పరిరక్షణ కమిటీ ఎన్నారై సభ్యులు అలసాని సురేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు వచ్చే ఆదివారం రోజున 02/06/ 2024న గంగమ్మ జాతర సందర్భంగా పెద్దఓరంపాడు పంచాయతీ వ్యాప్తంగా నెల రోజులు ముందుగా దండోరా ద్వారా ప్రజలకు తెలిపియున్నారు జాతరకు మినీ దుకాణాలు పిల్లల బొమ్మల అంగళ్లు తినుబండారాల అంగళ్లు చిరు వ్యాపారులు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా చిరు వ్యాపారులు చిరు దుకాణాలు మిఠాయిలు అంగళ్లు, పిల్లల ఆట బొమ్మల అంగళ్లు పెట్టుకొను అవకాశం కల్పిస్తున్నట్లు గంగమ్మ దేవత దేవాలయం పరిరక్షణ కమిటీ శ్రీకృష్ణ దేవాలయం పరిరక్షణ కమిటీ ఎన్ఆర్ఐ సభ్యులు అలసాని సురేష్ యాదవ్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## రొయ్యురు గ్రామంలో పోలీసు కార్డన్ సెర్చ్ నిర్వహించిన పమిడిముక్కల సీఐ ఎం కిషోర్

జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.25. సార్వత్రిక ఎన్నికలు - 2024 అనంతరం జరిగే అల్లర్లు/గొడవలు దృష్టిలో పెట్టుకొని, కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాలు ప్రకారం మండలంలో సమస్యాత్మక గ్రామాలు, అనుమానిత ప్రదేశాల్లో "కార్డన్ అండ్ సెర్చ్" కార్యక్రమం నిర్వహించిన పమిడిముక్కల సర్కిల్ పోలీసులు... ఈరోజు గుడివాడ డిఎస్పీ పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో, పమిడిముక్కల సీఐ యం.కిషోర్ బాబు, ఆధ్వర్యం లో తోట్లవల్లూరు ఎస్సై %జూ% విశ్వనాథ్, పమిడిముక్కల %ఎ% శ్రీనివాస్ పెదపారుపూడి ఎస్సై %స్త్ర% రాజు, మరియు పమిడిముక్కల సర్కిల్ పోలీస్ సిబ్బందితో కలిసి, మండలంలో సమస్యాత్మక గ్రామమైన రొయ్యూరు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు.కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా, సమస్యాత్మక ప్రదేశాలు, అనుమానిత ప్రదేశాల్లో, అనుమానిత వ్యక్తులను ముమ్మర తనిఖీలు నిర్వహించిన పోలీసులు.. కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా రోయ్యూరు ప్రజలతో పమిడిముక్కల సీఐ మరియు తోట్లవల్లూరు ఎస్సై సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికలు అనంతరం గ్రామాలలో ఎటువంటి అల్లర్లు, హింసాయుత సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం ఉండేలా ప్రతి పౌరుడు భాద్యతగా వ్యవహరించాలి అని ప్రజలకు సూచించారు.. కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా సరైన పత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్ ఇంజన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు.ఈ కార్యక్రమంలో భాగంగా సిఐ గ్రామ ప్రజలతో ముచ్చటించి ఎన్నికలు అనంతరం గ్రామాలలో అల్లర్లు/గొడవలు జరగకుండా, తీసుకొను చర్యలలో భాగంగా, గ్రామాలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై మరియు అనుమానాస్పదంగా పేలుడు పదార్థాలు, మారణాయుధాలు మరియు బాణాసంచా అక్రమ నిల్వలు ఉంచిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని పమిడిముక్కల సిఐ యం.కిషోర్ బాబు హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల గురించి గాని, ప్రేలుడు పదార్థాలు బుమారణాయుధాలు అక్రమంగా నిల్వ ఉంచిన వారి గురించిన సమాచారం పోలీస్ వారికి తెలియపరిచిన ఎడలా, సదరు సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడును అని తెలియజేశారు



## మాణిక్యాలరావుతో ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పిన చంద్రబాబు



జనసముద్రంన్యూస్, మే25, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని కండ్లకుంటలో ఎన్నికల రోజున 114వ బూత్ లో టీడీపీ తరపున ఏజంట్ గా నోముల మాణిక్యాలరావు కూర్చొన్నాడు. అదే సమయంలో రిగ్గింగ్ చేయటం కోసం బూత్ లోకి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తమ్ముడు వెంకట్రామిరెడ్డి వెళ్ళాడు. రిగ్గింగ్ కు పాల్పడటంతో నోముల మాణిక్యాలరావు అడ్డుకున్నారు. దీంతో తన అనుచరులతో కలిసి వెళ్లి ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులపై వెంకట్రామిరెడ్డి దాడికి పాల్పడ్డాడుఅనంతరం పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి నిన్ను కూడా చంపేస్తామని దళితుడైన మాణిక్యాలరావును వెంకట్రామిరెడ్డి బెదిరించారు.దీంతో మాణిక్యాలరావు ప్రాణభయంతో ప్రస్తుతం హైదరాబాద్ లో తలదాచుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న చంద్రబాబు నాయుడు మాణిక్యాల రావుతో ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## ప్రభుత్వ వెబ్సైటు లో ఎస్టీ కొండ దొర తెగను పునరుద్దరించాలి డా"హేమ నాయక్



చింతూరు డివిజన్ జనసముద్రం న్యూస్ : మే 25:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ సచివాలయం లోని వెబ్సైటు లో ఎస్టీ కొండ దొర తెగను పునరుద్దరించాలని ఆదివాసీ నాయకులు డా "హేమ నాయక్ డిమాండ్ చేసారు, శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు, వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం వెబ్సైటు లో గిరిజన తెగలు కనిపించకుండా పోవడం పరిపాటిగా మారిందన్నారు, ఆదివాసీ గిరిజన తెగల పై కక్ష పూరిత వైఖరి తోనే వైస్సార్సీపీ ప్రభుత్వం ఈ దుస్సాహసానికి ఒడిగట్టిందన్నారు, ఇదేళ్ల వైసీపీ పాలనా లో గిరిజన ప్రాంతం అభివృద్ధి చేయపోగా, ఉన్న గిరిజన తెగలను అంతం చెయ్యటానికి కంకణం కట్టుకుని కూర్చుందన్నారు, గతం లో ఇదేవిధంగా వాల్మీకి తెగను ప్రభుత్వ వెబ్సైటు నుంచి తొలగించగా, వాల్మీకి కుటుంబ సభ్యుల ఆందోళనతో మళ్ళీ వాల్మీకి తెగను పురుద్ధరణ చేసిన ఘటనను అయన గుర్తు చేసారు,కొండ దొర ప్రజలు వైసీపీ పార్టీకి ఏం అన్యాయం చేసారని, వారిని ఇంత చిన్న చూపు చూస్తున్నారని అధికార వైస్సార్సీపీ ఎంపీ, ఏంఎల్ఏ, జడ్పీఛైర్పర్సన్, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను సూటిగా ప్రశ్నించారు, వెబ్సైటు లో కొండ దొర తెగ లేక పోవటంతో ఉన్నత చదువుల కొరకు,కుల ధ్రువీకరణ పత్రాల గూర్చి వెళ్లే విద్యార్థులు, యువత, తీవ్ర అవస్థలుపడుతున్నారనీ అన్నారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి ఎస్టీ కొండ దొర తెగను యధావిధిగా ప్రభుత్వ వెబ్సైటు లో పొందు పరచాలని డిమాండ్ చేసారు,లేనిచో కొండ దొర ప్రజలందరితో కలిసి భారీ ఆందోళన కార్యక్రమం చేపడతమనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## కమ్ముకున్న కారు మబ్బులు

జనసముద్రంన్యూస్,మే25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం.మండలంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కారు మబ్బులు కమ్ముకొని వర్షం కురిసేలా వాతావరణం నెలకొంది. కానీ వరుణుడు కరుణించలేదు. కాకపోతే రోజు ఎండల తీవ్రత ఎక్కువగా ఉండి ఉక్కపోత తో అల్లాడిన ప్రజలు చల్లబడిన వాతావరణం తో కాస్త ఉపశమనం పొందారు. వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.



## ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీస్ శాఖ చర్యలు

ప్రతి జిల్లాకు ప్రత్యేక పోలీస్ అధికారులను నియమిస్తూ డీజీపీ ఉత్తర్వులు మొత్తం 56 మంది పోలీస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియామకం ఇవాళ ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయాలని ప్రత్యేక పోలీస్ అధికారులకు సూచన సున్నిత ప్రాంతాల్లో శాంతిభద్రతల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించాలని ఏపీ డీజీపీ ఆదేశం పల్నాడుకు అత్యధికంగా 8 మంది పోలీస్ అధికారుల కేటాయింపు





## కులదేవత సవార్ లక్ష్మమ్మ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు

జనసంద్రం న్యూస్ మే 25 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి అంబేద్కర్ నగర్ కాలనీవాసులు కులదైవంగా భావించే సవర్ లచ్చమ్మ దేవాలయాన్ని కొత్తగా నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఇతర కులాల ప్రజలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని పాడిపంటలు చల్లగా ఆశీర్వదించాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ తల్లిని వేడుకోవడం జరిగింది. కుల పెద్దమనిషి పుల్లూరి బాలరాజు పుల్లూరు సుధాకర్ మాతంగి వెంకన్న కస్తాల నవీన్ రాము భాను ప్రసాద్ చిన్నోడు ఎర్ర బాబురావు తిరుమలేష్ గ్రామ ప్రజలు పుల్లూరి వీరయ్య గ్రామస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 25 మహబూబాద్ జిల్లాప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఆసుపత్రిలోని విద్యుత్ సరఫరా, లోడ్, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా పై పలుసూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు విద్యుత్ వలన ఎలాంటి అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు ఈ..కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ పి విజయ్, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు , ఏఈ నవ్య, ఆస్పత్రి డాక్టర్ వైదేహి పాల్గొన్నారు.



## పాఠశాల ప్రారంభమయ్యే లోగా దుస్తులు అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

జనసముద్రం న్యూస్, మే 25 (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేటలో మహిళా స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు సందర్శించి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందించాలని అన్నారు పాఠశాల పున ప్రారంభం అయ్యేలోగా ఏకరూప దుస్తులు తయారుచేసి విద్యార్థులకు అందించాలన్నారు




## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వంసిద్ధం తసిల్దార్ విజయ్ కుమార్

చింతపల్లి. మే 25 జన సముద్రం న్యూస్ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని తసిల్దార్ విజయకుమార్ శనివారం పరిశీలించారు. చింతపల్లి మండలంలో 10 29 మంది పురుషులు, 457 మంది మహిళలుమొత్తం 14 56 మంది పట్టభద్రుల ఓటు కలిగి ఉన్నారని వారు పేర్కొన్నారు. ఓటు గలిగిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రం వద్ద తగిన సౌకర్యాలు కల్పించామన్నారు ఈ కార్యక్రమంలో వీరి వెంట ఆర్ ఐ బి యాదయ్య గౌడ్ ప్రభుత్వ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## చిరంజీవి జైదీప్ జన్మదిన0 సందర్భంగా ఆకలితో ఆనార్థులకు

## ఆహారం అందజేసిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే. 25.కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక రైల్వే స్టేషన్ రోడ్లో చిరంజీవి జైదీప్ జన్మదిన%శీ% సందర్భంగా ఆకలితో ఆనార్థులకు ఆహార అందజేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్ఈ సందర్భంగా గుడివాడ పట్టణ సామాజిక వేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో నా బిడ్డ జైదీప్ జన్మదిన సందర్భంగా ఆకలితో ఉన్న అనార్థులకు ఆహారం అందజేయడం జరిగిందని అదేవిధంగా పిల్లలకు చదువుతోపాటు సమాజానికి కూడా సేవలు చేయడం తల్లిదండ్రులు నేర్పించాలని కోరారు,అదేవిధంగా నా బిడ్డ జైదీప్ కు ఆశీర్వాదం అందించిన కొడాలి నాని గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారుగుడివాడ పట్టణంలో పుట్టినరోజులు గాని పెళ్లి రోజులు గాని మన వంతు సహాయంగా ఆకలితో ఉన్న అనార్థులకు ఆహారం అందించినట్లయితే ఆ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారుఈ కార్యక్రమంలో శివ, చరణ్, శ్యాం బాబాయ్, ఫ్రెండ్ సర్కిల్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

**ప్రజల కోసం పోరాడే నాయకుడికి ఓటేసి గెలిపిద్దాం**

**అలుపెరుగని ఉద్యమకారుడికి భారీ స్థాయిలో మద్దతు ఇద్దాం**

**ఎందరో అనాధలకు అండగా ఉన్న మల్లన్నను మండలికి పంపుదాం**

**కాంగ్రెస్ నాయకుల మద్దతుతో మల్లన్న టీం ప్రచారం**

**వికారాబాద్ జిల్లా అధ్యక్షులు భద్రాచలం ఇంచార్జి గణపురం శ్రీనివాస్**



భద్రాచలం మే 25 (జనసముద్రం న్యూస్) వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నను గెలిపించాలంటూ వికారాబాద్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు గణపురం శ్రీనివాస్ భద్రాచలం నియోజకవర్గంలో తీన్మార్ మల్లన్న గెలుపుకై ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా గణపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్ర ఓటర్లను కోరారు. మల్లన్న గెలుపు కాయమే అయినప్పటికీ భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత దిశగా కృషి చేయాలని కోరారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు మల్లన్నను ఎమ్మెల్సీని చేద్దామని పిలుపునిచ్చారు. మల్లన్నను చట్ట సభలోకి పంపిస్తే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మల్లన్నను చట్టసభలకు పంపిస్తే నిరుద్యోగ యువతకు అండగా నిలబడతారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన నిరుద్యోగుల సమస్యలపై మల్లన్న పోరాడుతాడని తెలిపారు. అన్యాయాలను ఎదిరించే శక్తిగా నిర్బంధాలను ఎదుర్కొన్ని జైలు జీవితం గడిపి పాలకులు ఎంతటి వారైనా వారి అన్యాయాలపై పోరాడే దమ్మున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్ని శ్రీనివాస్ గుర్తు చేశారు. తీన్మార్ మల్లన్నను మన కుటుంబ సభ్యుడిగా భావించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గణపురం శ్రీనివాస్ పట్టభద్రుల ఓటర్లను కోరుతున్నారు.

# కెసిఆర్, కేటీఆర్ పై అభిమానం చాటుకున్న బాలుడు

జనసముద్రం న్యూస్ మే 25: డిండి:-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన ఎండి బాసిద్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల సెక్రటరీ పెద్ద కుమారుడు ఎండి బారి అభిమానంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల చిత్రాలను డ్రాయింగ్ వేశాడు.శుక్రవారం దేవరకొండ నియోజకవర్గంలో వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అధ్యక్షతన పట్టభద్రుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు,మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి,అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు,తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సమావేశంలో డిండి మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు సహకారంతో ఎండి బారి వేదికపై వారిని గౌరవప్రదంగా కలిసి అభిమానంతో తను గీసిన చిత్రాలను కేటీఆర్ కు అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు.ఈ సందర్భంగా బాలుడిని కేటీఆర్ అభినందించారు.ఈ సమావేశానికి మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ డిండి పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను,రషీద్,ఐలేష్ చారి,పీర్ మహ్మద్,బలముల తిర్పతయ్య, గుర్రంసురేష్, బాసిద్, జంతుక రేణయ్య,ఒగ్గు హరీష్,కుతాటి నరేష్ పాల్గొన్నారు.



## ఈనెల 27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### - జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల

జనసముద్రం మే 25 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఈనెల 27న ఉదయం 8 గంనుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ కు నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27 న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరు గా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కునువినియోగించుకునేందుకు గాను యాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, లేదా వారు పని చేసే షిఫ్ట్ లను సవరించడం లేదా పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కువినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు . ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు, పారిశ్రమక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కోరారు.







## మన అగ్రిటెక్ బ్రాంచ్ ను ప్రారంభించిన

## మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ మే 25: డిండి:- నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో రైతులకు ఉపయోగకరమైన పని ముట్లు అతి తక్కువ ధరలకే దొరకాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బల్ముల తిర్పతయ్య మన అగ్రిటెక్ బ్రాంచ్ ను నూతనంగా ఏర్పాటు చేశారు. శనివారం ముఖ్య అతిథులుగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని మన అగ్రిటెక్ బ్రాంచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ ని తదితరులను తిరుపతయ్య దంపతులు శాలువాతో సన్మానించారు.అదేవిధంగా బల్ముల తిరుపతయ్య పెద్ద కుమారుడు ప్రేమ్ కుమార్ పెళ్లిరోజు సందర్భంగా రవీంద్ర కుమార్ కేక్ కటింగ్ చేసి దంపతులకు తినిపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు,ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను,పున్న లింగమయ్య,తండు చంద్రయ్య గౌడ్,పున్న దినేష్, సుదిని రాజేందర్ రెడ్డి,న ల్లగంతుల పురుషోత్తం, సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు,గుర్రం సురేష్,ఎం.డి రషీద్,పీర్ మహమ్మద్,ఎం.డి బాసీద్,కటికర్ల కరుణాకర్,ఐలేష్ చారి,మైనొద్దీన్, ఎం.డి జహంగీర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంతు చిక్కని వ్యాధి తో 12 ఆవుల మృతి

మహబూబాబాద్ జనసముద)%శీ% 25 మే శనివారం గంగారం మండలం..గంగారం గ్రామం లో గత వారం రోజుల వ్యవధి లో 12 ఆవులు మృత్యువాత పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివరాలు ఇలా ఉన్నాయి. నిన్న సిద్దబోయిన కాంతారావు కు చెందిన ఆవు దూడ మృతి చెందింది నాలుగు రోజుల క్రితం జెజ్జారి కృష్టయ్య ఆవు 1 జేజ్జరి సమ్మయ్య లేగ దూడ 1 జెజ్జారీ లక్మయ్య వి 2 లేగ దూడలు జేజ్జారి కన్నయ్య ఎద్దు 1 ఇంక పలువురి ఆవులు లేగ దూదలు మృత్యు వాత పడ్డాయి అని రైతులు తెల్పుతున్నారు రైతులు ఏమి రోగం వస్తుందో తెలియక ఆందోళన చెందుతున్నారు పశువుల వైద్యులు స్పందించి వాటికి వస్తున్న రోగం ఎంటో గుర్తించి తగిన వైద్యం కానీ టీకాలు కానీ వేసి తమ పశు వులను కాపాడాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు అలాగే గంగారం మండలం లో పసు వైద్య శాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.




## ఆ క్రెడిట్ కార్డుల చెల్లింపుల పెరుగుదల.. ఆ ఒక్కటే ప్రధాన కారణం

కివీ, క్రెడిట్-ఆన్-యూపీఐప్లాట్‌ఫారమ్ 40 కంటే తక్కువ వయస్సు ఉన్న యువకులలో యూపీఐపై క్రెడిట్ కార్డ్‌ల స్వీకరణ అత్యధికంగా ఉందని నివేదించింది. యూపీఐలో సీసీ అనేది ప్రాథమిక చెల్లింపు విధానంగా ఉద్భవించిందని వినియోగదారులు ప్రతి నెలా రూ. 22,000 కంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నారని నివేదికలో పేర్కొన్నారు.